# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 56 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 8 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## మంత్రివర్గ విస్తరణకు
# హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
## క్యాబినెట్‌లో కొత్తగా ముగ్గురు!



హైదరాబాద్, జూన్ 7 (ప్రభాత ఉదయం)

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరగబోతోంది. మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అందుకు సంబంధించి ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కేబినెట్‌లో మొత్తం 6 స్థానాలు ఖాళీ ఉండగా.. జూన 8, ఆదివారం ముగ్గురిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనిపై సాయంత్రానికి రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన రావొచ్చని తెలుస్తోంది.

తెలంగాణ కేబినెట్ విస్తరణపై కొన్ని నెలలుగా ఢిల్లీ స్థాయిలో అనేకసార్లు చర్చలు జరిగాయి. సీఎం, డిప్యూటీ సీఎం సహా అనేక మంది ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుంది కాంగ్రెస్ హైకమాండ్. కేబినెట్‌లో చోటు ఆశించే వారి సంఖ్య భారీగా ఉ ఒడటంతో.. అనేక సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ క్షేత్రస్థాయిలో నేతల అభిప్రాయాలు తీసుకుని హైకమాండ్‌కు ఈ మేరకు నివేదిక ఇచ్చినట్టు తెలుస్తోంది.

కేబినెట్‌లో చోటు కోసం కొంతమంది నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రేమ్‌సాగర్‌రావు, మదన్‌మోహన్‌రావు, ఆది శ్రీనివాస్, విజయశాంతి రేసులో ఉన్నారు. నల్లగొండ నుంచి బీసీ కోటాలో బీర్ల ఐలయ్య, ఎస్టీ కోటాలో శంకర్ నాయక్ పేరు కూడా తెరపైకి వస్తోంది. మరోవైపు తమకు కూడా కేబినెట్‌లో చోటు కల్పించాలని కొద్దిరోజుల నుంచి పలువురు మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లాకు కేబినెట్‌లో కచ్చితంగా ప్రాతినిథ్యం కల్పించాలని పలువురు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కోటాలో మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కువ మంది నేతలు కేబినెట్ రేసులో ఉండటంతో.. ఎలాంటి సమీకరణాలు పరిగణనలోకి తీసుకుని ఈసారి కేబినెట్‌లో ఎవరికి చోటు దక్కుతుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. అయితే మంత్రివర్గ విస్తరణ విషయంలో కాంగ్రెస్ నాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఆశావాహులు అసంతృప్తి చెందకుండా మరో మూడు స్థానాలు ఖాళీ ఉంచాలని నిర్ణయించినట్టు సమాచారం.




## కాళేశ్వరం విచారణకు
# హాజరవుతా

**కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా**
**కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు**
**కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరందిచిన ఘనత మాది**
**నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది**
**విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా**
**మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి**

హైదరాబాద్, జూన్ 7 (ప్రభాత ఉదయం)

కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్‌ఏ

..మిగతా 2లో

## బనకచర్లపై కేంద్రం
# ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు



**ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది**
**సిఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

2

# సోనియాకు అస్వస్థత



**సిమ్లా ఆస్పత్రిలో చేరిక**

సిమ్లా, జూన్ 7 (ప్రభాత ఉదయం)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు

..మిగతా 2లో

## కాళేశ్వరంపై కావాలనే
# అబద్దాల ప్రచారం

**తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ శ్రీరామరక్ష**
**రైతు ప్రయోజనాలు కాపాడేది బిఆర్ఎస్సాత్రమే**
**కాంగ్రెస్, బిజెపిలు గోదావరి,కృష్ణ దోపిడీలపై మాట్లాడరు**
**మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**




హైదరాబాద్, జూన్ 7 (ప్రభాత ఉదయం)

గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని

..మిగతా 2లో

# వాతావరణ శాఖ చల్లటి కబురు
## వచ్చే ఐదురోజులు వానలే వానలు



హైదరాబాద్, జూన్ 7 (ప్రభాత ఉదయం)

రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీ-రియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు

..మిగతా 2లో

# బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్
## తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం

రాయ్‌పూర్, జూన్ 7 (ప్రభాత ఉదయం)

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ ల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు

..మిగతా 2లో





## ఉగ్రవాదంపై
# జీరో టాలరెన్స్ విధానం
**కేంద్రమంత్రి జైశంకర్**

న్యూఢిల్లీ, జూన్ 7 (ప్రభాత ఉదయం): భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ శనివారం న్యూఢిల్లీలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీని కలిశారు. డేవిడ్ లామీ తన ప్రతినిధి బృందంతో కలిసి భారతదేశానికి చేరుకున్నారు. ఈ సమావేశంలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ భారత్ ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ పాలసీని కలిగి ఉందని, మిత్ర దేశాన్ని దాన్ని అర్థం చేసుకుంటాయని ఆశిస్తున్నామన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖం డించినందుకు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మద్దతు ఇచ్చినందుకు భారత విదేశాంగ మంత్రి బ్రిటిష్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బ్రిటిష్

..మిగతా 2లో

# కాళేశ్వరంపై కావాలనే అబద్ధాల ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టు-ను ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రి-టైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు- నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాడు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టు-కొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టు-కొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ- సంస్థ ఎన్‌డీఎస్‌ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మ-కై-÷-క నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటు-న్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు.



## రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్‌ను పూర్వకంగా కలిసిన జిట్ట సునీల్ కుమార్ యాదవ్

కూకట్‌పల్లి,జూన్ 7 (ప్రభాత ఉదయం) గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, జేబీఎం చైర్మన్ రిషికేష్‌లను రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు, జేబీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యు ఐ నాయకులకు రాబోయే కమిటీలలో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, జూన్ 7 (ప్రభాత ఉదయం) బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## సోనియాకు అస్వస్థత

మొదటి పేజీ తరువాయి...

ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీ-ఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

## కాళేశ్వరం విచారణకు హాజరవుతా

జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీ-ఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీ-ఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది.

## వాతావరణ శాఖ చల్లటి కబురు

మొదటి పేజీ తరువాయి...

సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం నాడు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం నాడు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానం

మొదటి పేజీ తరువాయి...

విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ రెండు రోజుల భారత పర్యటన కోసం శనివారం ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు. లామీ బృందం పర్యటన రెండు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నది. ఈ సందర్భంగా మంత్రి జైశంకర్ మాట్లాడుతూ తాము ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ పాలసీని అవలంబిస్తా మన్నారు. తమ మిత్రదేశాలు దీన్ని అర్థం చేసుకుంటా యని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ముగిసిన భారతదేశం-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పదం నిజమైన అర్థంలో ఒక మైలురాయిగా జైశంకర్ అభివర్ణించారు. ఈ సమావేశంలో పాకిస్తాన్ నుంచి సరిహద్దు ఉగ్రవాదం అంశాన్ని కూడా భారతదేశం లేవనెత్తింది. గత నెలలో జరిగిన సైనిక ఘర్షణ సమయంలో ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నంలో భారతదేశం, పాకిస్తాన్ రెండింటితోనూ సంప్రదిం పులు జరిపిన దేశాల జాబితాలో బ్రిటన్ సైతం ఉంది. మే 16 నుంచి లామీ ఇస్లామాబాద్‌లో రెండు రోజులు పర్యటించారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ నాయకులు ఎం భీమ్ రెడ్డి

కర్నూల్, జూన్ 7(ప్రభాత ఉదయం) కర్నూల్ పట్టణ కేంద్రంలోని టీఎస్సార్ ఫంక్షన్ హాల్ లో రాజశేఖర్ రెడ్డి కుమారుడు, సీనియర్ పాత్రికేయులు మూలమల్ల జయసింహారెడ్డి బావమరిది కేశవర్ధన్ రెడ్డి , ఉజ్వల వివాహం రిసెప్షన్ ఈ వివాహ రిసెప్షన్ వేడుకల్లో బళ్లారి ఎరంగిల్ కోఆపరేటివ్ చైర్మన్ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మూలమల్ల భీంరెడ్డి, మనుమరాళ్లు ఎం అక్షర రెడ్డి, ఎం సీరి రెడ్డి , కలుగొట్ల వెంకటరామిరెడ్డి వివాహ వేడుకలు పాల్గొని నవ దంపతులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పేదల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేసేది ప్రధాని నరేంద్ర మోడీ

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి,జూన్ 7 (ప్రభాత ఉదయం) నిరుపేదల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేసే ఏకైక వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్‌అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ తులసీనగర్ లో ఉన్న రేషన్ షాప్ ముందు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ డివిజన్, బిజెపి అద్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాదాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాల నేపథ్యంలో దేశంలో ఉన్న పేదలందరికీ మూడు నెలల ఉచిత బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతున్నం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న విషయాలు ప్రజలకు తెలవక రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందన్న భ్రమలో ఉంటున్నారని అందుకే ప్రతి రేషన్ షాప్ లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని అన్నారు. ఏలాంటి విపత్తు వచ్చినా కూడా ప్రజలు ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో మోడీ పేద ప్రజల కోసం ఆలోచన చేసి గొప్ప నిర్ణయం తీసుకుని పేదల పక్షపాతిగా నరేంద్ర మోడీ చరిత్రలో నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, కుమార చారి, శ్రీనాథ్, కవిత, కమల్, శ్రీకాంత్, సుబ్బారావు, రాహుల్, రమేష్, సిరి తదితరులు పాల్గొన్నారు.



## త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ

### ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, జూన్ 7 (ప్రభాత ఉదయం) త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ ప్రతీక అని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ఉన్న ఈద్గా గ్రౌండ్లో ముస్లిం మైనార్టీ, ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా డివిజన్ లోని ప్రజలందరూ అన్ని పండుగలు కలిసిమెలసి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మిస్ ఇంగ్లాండ్ వారి దేశంలో మీడియా సమావేశంలో వెల్లడించిన

# అంశాలపై ప్రభుత్వం విచారణ జరపాలి

బుద్వేల్, జూన్7(ప్రభాత ఉదయం) : తనపై సోషల్ మీడియా లో అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ ( టీఎంఆర్ఈఐఎస్) వైస్ చైర్మన్ మహ్మద్ ఫహీమ్ ఖరేషీ రాజేం ద్రనగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో ఇప్పటి వరకు ఇద్దరు రిపోర్టర్లకు బీఎన్ఎస్ 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి కేసులు నమోదు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు తాజాగా శనివారం బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్ కు నోటీసులు ఇచ్చి స్టేషన్ కు పిలిపించి ఆయన సమాదానాలను తీసుకున్నారు.


రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మన్నే క్రిశాంక్

**మిస్ ఇంగ్లాండ్ చేసిన వాఖ్యలపై విచారణ చేయాల్సింది పోయి తమకు నోటీసులు ఇస్తే ఎలా : క్రిశాంక్**

మిస్ ఇంగ్లాండ్ వారి దేశానికి వెళ్లాక సన్ డెయిలీ మేయిల్ గార్డియన్ అనే మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూ ను ప్రచురించిన న్యూస్ పేపర్ కటింగ్ లను పోస్ట్ చేసిన తనకు నోటీసులు ఇచ్చి పిలిపించడం బాధాకరమని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్ అన్నారు. రాజేం ద్రనగర్ పోలీస్ స్టేషన్ బయట శనివారం ఆయన మీడియా తో మాట్లాడారు. మన దేశానికి వచ్చిన అతిధులకు జరిగిన అవమానాన్ని ఆమె మీడియా ముఖంగా వెల్లడించగా, ఆ కటింగ్ లను సోషల్ మీడియా లో పెట్టిన వారిపై విచారణ చేయిస్తున్న ప్రభుత్వం మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై కూడా విచారణ చేస్తే బాగుండేదన్నారు.


కత్తి పోట్లకు గురైన జుబేదా


సలీం

## గొడవ జరుగుతుండగా అడ్డు వచ్చిన పక్కింటి మహిళకు కత్తిపోట్లు

బుద్వేల్, జూన్7(ప్రభాత ఉదయం): పక్కింట్లో గొడవ జరుగుండగా అక్కడికి వెళ్లిన ఓ మహిళకు కత్తిపోట్లు జరిగాయి. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. మహరాష్ట్ర నాందేడ్ ప్రాంతానికి చెందిన నేహ కాటేదాన్ మధుబన్ కాలనీలో నివాసం ఉంటుంది. బక్రీద్ పండుగ కోసం ఆమె వద్దకు నాందేడ్ నుంచి మూడు రోజుల క్రితం తల్లిదండ్రులు సలీమ్, రేష్మ లు వచ్చారు. మద్యం సేవించడం అలవాటు ఉన్న సలీం శుక్రవారం మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడుతున్నాడు. దీంతో ఆమె పక్కింటికి వెళ్లి దాక్కుంది. పక్కింట్లో నివాసం ఉండే జుబేదా గొడవ జరుగుతున్న ప్రాంతానికి వచ్చి ఏమైంది అని ప్రశ్నిస్తుంటే సలీం ఆమెను కత్తితో పొడిచాడు. ఈ సంఘటలో జుబేదా కు గాయాలైనాయి. మైలార్దేవుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సలీం ను అరెస్ట్ చేశారు. గాయపడ్డ జుబేదా ను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చారు. కేసు దర్యాప్తు లో ఉంది.



## క్రీడల్లో గెలుపోటములు సహజం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 7(ప్రభాత ఉదయం) క్రీడాకారులకు క్రీడల్లో గెలుపోటములు సహజమని,క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని కొండాపురం గ్రామ పెద్దలు అన్నారు. కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో నిర్వహించు మారెమ్మ దేవత ఉత్సహాలు, ఏరువాక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శనివారం గ్రామ పెద్దల సమక్షంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతి దాత ఎల్.భీమ్ రెడ్డి రూ.5016, రెండవ బహుమతి దాత కొమ్ము పాపిరెడ్డి రూ. 3016 అందజేయనున్నారు. క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా పాల్గొను క్రీడాకారులకు టీమ్స్ మరియు జెర్సీ దాతలు నారం మహంది రెడ్డి (మాజీ సర్పంచ్), లింగమ్మ గారి మురళి, కనిగేరి సుధాకర్, కనిగేరి యుగంధర్ (బుల్లెట్), వాగుల చిన్న రంగారెడ్డి అందజేశారు. సిల్డ్ దాతలు మూడుగంట్ల నారాయణ రెడ్డి , కనిగేరి రవి(ఫర్టిలైజర్)అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.


బీజేపీ మైలార్ దేవుపల్లి డివిజన్-2 సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ


## బీజేపీ బలోపేతానికి ప్రతి నాయకుడు కృషి చేయాలి

**డి.లక్ష్మీనారాయణ**

బుద్వేల్ జూన్7(ప్రభాత ఉదయం): బీజేపీ కి ప్రజలలో అదరణ ఉందని, దానిని సొంతం చేసుకోవడానికి నాయకత్వం కృషి చేయాలని ఆ పార్టీ ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం గగన్ పహాడ్ లో బీజేపీ మైలార్దేవుపల్లి డివిజన్-2 అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అధ్యక్షతన డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, త్వరలోనే పార్టీ డివిజన్ కమిటీ ని పూర్తి స్థాయిలో వేయాలన్నారు. ప్రతి బస్తీ నుంచి ఐదుగురు కార్యకర్తలను తీసుకుని వారిలో నుంచి కమిటీ ని వేసినట్లయితే అన్ని ప్రాంతాలకు బాగస్వామ్యం కల్పించినట్లు ఉంటుందన్నారు. డివిజన్ కమిటీ తో పాటు వివిధ మోర్చాల కమిటీ లను వేసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, దానిపై ప్రజలలో అవగాహన కల్పించి రాబోయే రోజులలో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ పి.మల్లేశ్ యాదవ్, ఎస్సీ మోర్చా చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ జోగి రవి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడికె రాజు, సీనియర్ నాయకులు వై.నర్సిరెడ్డి, అడికె మహేందర్, వల్లూరి శ్రీనివాస్, జేఎం శ్రీనివాస్, గూడూరి అంజి, గొడుగు కొండల్, బల్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతుల హత్య కేసును చేదించడానికి ఆరు బృందాలతో గాలింపు

బుద్వేల్, జూన్7(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ జన చైతన్య ఫేజ్-2 లో శుక్రవారం జరిగిన వృద్ధ దంపతులు షేక్ అబ్దుల్లా, రిజ్వాన ల హత్య కేసును చేదించడానికి పోలీసులు ఆరు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నారు. హత్యలో ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నట్లు నిర్ధారణ కు వచ్చిన పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా వారి ఆచూకి కోసం ప్రయత్నిస్తున్నారు. అబ్రిజ్ రెసిడెన్సీ నుంచి నిందితులిద్దరు ఆరాంఘర్ వైపు వెళ్లినట్లు సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు ప్రాధమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తుంది. పోలీసులు ఇప్పటి వరకు అపార్ట్మెంట్ వాచ్మెన్ రాజేశ్ తో పాటు డ్రైవర్ ను విచారించారు. దొంగతనానికి వచ్చిన వారు ఈ హత్యకు పాల్పడ్డారా... ఆస్తి తగదాలు కారణమా.. అనే కోణంలో కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి పర్యవేక్షణలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఆడిషనల్ డీసీపీ కె.శ్రీనివాసరావు, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్ స్పెక్టర్ క్యాస్ట్రో ల ఆధ్వర్యంలో దర్యాప్తు బృందాలు ఈ కేసును చేదించడానికి ప్రయత్నిస్తున్నాయి.



## నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్ సరఫరాలు అంతరాయం

రాజేంద్రనగర్, జూన్ 7(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని విజయ్ ఆనంద్ కంపెనీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కాటేదాన్ పారిశ్రామిక వాడ కొంత ప్రాంతం, సర్వీసింగ్ గల్లి ప్రాంతం, రామ్ చరణ్ ఆయిల్ మిల్, రవి ఫుడ్ గల్లీ ప్రాంతంలలో ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర నుండి 12:30 వరకు, రవి ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 12:30 వరకు త్రిశూల్ మెటల్ ప్రాంతం, పహేల్ ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు, అక్షయ్ ఫుడ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు, ఆర్ఇసి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు ఆరంఘర్, ఏకేఆర్ పెట్రోల్ పంపు, మహాలక్ష్మి హెూటల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.



## సమాజం కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలి

**ధరూర్ మండలం యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సమీర్**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 7(ప్రభాత ఉదయం) సృష్టి ఎంతో అద్భుతమైనది.. .సకల చరాచరాలతో నిండి ఉన్న దీన్ని అల్లాహ్ సృష్టించాడనీ.. ఆయన ప్రసాదించిన ఈ జీవితాన్ని ఆయన కోసం త్యాగం చేసేందుకు వెనుకాడకూడదని సందేశాన్నిచ్చేదే పండుగ బక్రీద్ అని ధరూర్ మండలం యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సమీర్ పండగ సందేశాన్ని ప్రజలకు అందజేశారు. శనివారం ధరూర్ మండలం ఉప్పేర్ గ్రామంలో ఈద్గా వద్ద జరిగిన బక్రీద్ "ఈద్ ఉల్ ఆదా" నమాజ్ సందర్భంగా ముస్లిం సమాజానికి సందేశాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ ప్రవక్త ఇబ్రహీం త్యాగనిరతి, సహనశీలత, రుజువర్తనలను తెలుపుతుందన్నారు. మానవాళికి మార్గదర్శకత్వం వహించడానికి దైవం పక్షాన అవతరించిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరనీ ఈ సకల చరాచర సృష్టికి కారకుడని, ఆయన పట్ల భక్తి, శ్రద్ధలు ప్రకటించడం ద్వారా ముక్తిని పొందవచ్చని జాతికి పిలుపునిచ్చారు. ఇస్లాంలో బక్రీద్ కు ప్రాధాన్యత ఉందనీ అన్నారు. శనివారం ఈ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆర్థికంగా ఇబ్బందులు లేని ప్రతి వ్యక్తి ఖుర్బానీ ఇవ్వడం ఈ పండుగ సంప్రదాయం అన్నారు. ఖుర్బానీ ద్వారా వచ్చిన మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక వంతు పేదలకు, రెండో భాగాన్ని బంధుమిత్రులకు, మరో భాగాన్ని తమ కోసం వాడుకోవాలని ఆయన సూచించారు. అందరూ ఐకమత్యంగా ఉంటూ శత్రువులను సైతం ఈ పండుగ సందర్భంగా పలకరించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని విషయాలు త్యాగనిరతిని పెంపొందించుకోవాలని కోరారు.



## రాందేవ్ రావు ఆస్పత్రికి ప్రపంచ పర్యావరణ దినోత్సవ హరిత పురస్కారం

**హరిత పురస్కారం లభించడంతో హర్షించిన రాందేవ్ రావ్ ఆస్పత్రి సీఈవో డా. యోబు**

కూకట్‌పల్లి,జూన్ 7 (ప్రభాత ఉదయం) ప్రకృతిని రక్షించే దిశగా అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా మా సంస్థ రాందేవ్ రావ్ ఆసుపత్రి కి ఈ సంవత్సరం యశోద హాస్పిటల్, హెల్ప్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావ్ ఆసుపత్రి కి హరిత పురస్కారం లభించినందుకు ఎంతగానో హర్షిస్తున్నామని రాందేవ్ రావ్ ఆస్పత్రి సీఈవో డాక్టర్ యూబు అన్నారు. రాందేవ్ రావ్ ఆసుపత్రి తరుపున ఈ అవార్డు ని సీఈఓ డా. ఎన్ యోబు, డా. స్వాతి రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి లో రాందేవ్ ఆసుపత్రి ని కూకట్ పల్లి ఊపిరితిత్తులు (లంగ్స్ అఫ్ కూకట్ పల్లి) గా అభివర్ణించడం జరిగిందని అన్నారు. ఈ పురస్కారం పచ్చదనం, పరిరక్షణ గురించే కాకుండా సేఫ్ బయో మేడికల్ వాడకం, ఎస్ టి పి, సోలార్ వాడకం గురించి కూడా పరిణలోకి తీసుకొని ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాట్లు, ఆకుపచ్చ పరిసరాల ఏర్పాటులో మా సంస్థ చేసిన నిరంతర శ్రమకు ఈ పురస్కారం ఒక ప్రేరణగా నిలుస్తుందని, ఈ గౌరవం మాకు లభించినందుకు అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు, భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంగా పర్యావరణ హిత కార్యకలాపాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థనలు


హసన్ నగర్ అక్బరీ మసీదు ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్, తదితరులు..


బందోబస్తులో పాల్గొన్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్

బుద్వేల్, జూన్7(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో శనివారం ఈద్ ఉల్ అధా (బక్రీద్) ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేలాది మంది ముస్లీం సోదరులు ఆయా ప్రాంతాలలో ఉన్న ఈద్గాలలో ప్రార్థనలు చేశారు. హసన్ నగర్ అక్బరీ మసీదు ఈద్గాలో శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ ప్రార్థనలు చేశారు. ఆయనతో పాటు వందలాది మంది ముస్లిం సోదరులు హసన్ నగర్ ఈద్గాలో ప్రార్థనలు చేశారు. రాజేంద్రనగర్ మానసహిల్స్ లోని ఈద్గాలో సైతం వందలాది మంది ముస్లీం సోదరులు ప్రార్థనలు చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్, హప్పీ హెూమ్స్ కాలనీ కి చెం దిన సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సుజాత్ పటేల్, సర్ఫరాజ్ సిద్దిఖీ, ముజాహిద్ సికిందర్ లు , రాజేంద్రనగర్ కు చెందిన మజ్లిస్ నాయకులు మహ్మద్ ముర్తుజా ఆలీ, కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎ నయీమ్ తదితరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.



బ్యాగ్, నగదు వస్తువులు మర్చిపోయిన ప్రయాణికులకు అందజేస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత

# బస్సులో బంగారం మర్చిపోయిన ప్రయాణికులు

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసి సిబ్బంది

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 7(ప్రభాత ఉదయం)విధి నిర్వహణలో ఆర్టీసి సిబ్బంది తన నిజాయితీని చాటుకున్నారు. శనివారం కర్నూల్ నుండి గద్వాలకు గద్వాల ఆర్టీసి డిఫో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులు రెండున్నర లక్షల విలువైన(25 తులాలు) బంగారు ఆభరణాలు, 40 వేల రూపాయల నగదు ఉన్న బ్యాగ్ తో పాటు ల్యాప్ టాప్ మర్చిపోయి గద్వాలలో దిగిపోయారు. దానిని గమనించిన గద్వాల జిల్లా డిపోకు చెందిన కండక్టర్ సూరిబాబు, డ్రైవర్ పరుశరాములు బ్యాగ్ ను, ల్యాప్ టాప్ ను గద్వాల డిపో మేనేజర్ సునీతకు అందజేశారు. ఐడి కార్డు ఆదారంగా పోగొట్టుకున్న ప్రయాణికులను గుర్తించి బంగారు ఆభరణాలు,నగదు బ్యాగ్, ల్యాప్ టాప్ ను వారికి అప్పగించారు. ఆర్టీసి సిబ్బంది నిజాయితీని ఆర్టీసి డీఎంతో పాటు సిబ్బంది అభినందించారు.



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ సర్పంచ్ మూలమల్ల భీంరెడ్డి

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు ఎం భీమ్ రెడ్డి

కొత్తకోట, జూన్ 7 (ప్రభాత ఉదయం) మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలోని ఈద్గా వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా సీనియర్ నాయకులు , గ్రామ మాజీ సర్పంచ్ మూలమల్ల భీమ్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మూలమల్ల భీంరెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.



శ్రీ వే ణుగోపాల స్వామి ఆలయ ధ్వజస్తంభ ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

# ఆధ్యాత్మికతపై గ్రామస్తులు దృష్టి సారించాలి

## భక్తి భావం పెంపొందించడం కోసం కమిటీ వేయాలి

## ఆధ్యాత్మికతతో మనశ్శాంతి

కొత్తకోట, జూన్ 7(ప్రభాత ఉదయం) ఆధ్యాత్మికతతో మనశ్శాంతి లభిస్తుందని అందుకోసం యువత ఆ దిశలో ముందుకు సాగాలని రామకృష్ణాపురం గ్రామం పెద్దలు సూచించారు. శనివారం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ధ్వజస్తంభం , గ్రామ దేవతల నాభిశిల, బొడ్రాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఆధ్యాత్మికతను పెంపొందించుకోవటానికి కమిటీ ఏర్పాటు చేసి చిన్న వయసు నుండే భక్తి భావం పెంపొందించుకోవటానికి దృష్టి సారించాలన్నారు.

# గంటల వ్యవధిలోని కేసు చేదించిన గద్వాల పోలీసులు




గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 7 (ప్రభాత ఉదయం) గద్వాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ చేసిన లారీని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు అయితే బాధితుడు సాదిక్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై కళ్యాన్ కుమార్ విచారణ చేపట్టారు. అయితే ఎత్తుకెళ్లిన లారీని సాంకేతిక విభాగ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశీలించారు. అయితే వనపర్తి పెబ్బేర్ బిజినపల్లి నాగర్ కర్నూల్ బాల్నగర్ మీదుగా లారీ వెళ్తున్నట్లు గుర్తించారు. దాదాపు 8 గంటల వ్యవధిలోనే బాల్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద లారీని గుర్తించారు. దీంతో లారీని పోలీసులు స్వాధీనం చేసుకొని గద్వాల స్టేషన్ కు తరలించారు లారీ విలువ 10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు కేసు చేదనలో సాంకేత విభాగ సిబ్బంది చంద్రయ్య, కిరణ్, రాజు యాదవ్ లు కృషి అభినందనీయ మన్నారు. స్వాధీనం చేసుకున్న లారీని బాధితులకు ఇవ్వనున్నట్లు ఎస్సై తెలిపారు.

# పిన్నాపురం గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్, నాయకుల బృందం





## ఒకేచోట సోలార్, విండ్, జల విద్యుత్ కేంద్రాలు

కర్నూల్, జోన్ 7(ప్రభాత ఉదయం) ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుమ్మితం తాండ, పాణ్యం మండలం పిన్నాపురం ప్రాంతాల్లో గ్రీన్‌కో కంపెనీ 6,680 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు దాదాపు పూర్తవుతున్న సందర్భంగా ప్రాజెక్టు టన్నెల్, టర్బైన్లను, అప్పర్ డ్యాం, లోయర్ డ్యాం, టన్నెల్‌ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , నాయకుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన రెన్యూవబుల్ ఎనర్జీ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు ఇదే, ఒకే ప్రాంతంలో సోలార్, విండ్, జల విద్యుత్ కేంద్రాలను నిర్మిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ ఏటా 3.3 మిలియన్ టన్నుల %జూ□% ఉద్గారాలను నివారించడానికి సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి , తదితర నాయకులు, ఇరు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు.

# టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షులు డాక్టర్ నాగ్నాథ్ మాశెట్టి ఆధ్వర్యంలో చేప ప్రసాదం కోసం వచ్చే ప్రజలకు ఆహార పదార్థాలు




తెలంగాణ రాష్ట్ర బసవ కేంద్ర బృందం



చేప ప్రసాదం కోసం వచ్చిన ప్రజలకు ఆహార పదార్థాలు వడ్డిస్తున్న బృందం

చార్మినార్, జూన్ 7(ప్రభాత ఉదయం) మగశిర కార్తె సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే చేప ప్రసాదం కోసం వచ్చే ప్రజలకు టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షులు డాక్టర్ నాగ్నాథ్ మాశెట్టి ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఉచితంగా ఆహార పదార్థాలను అందజేశారు. పంపిణీకి ముందు మహాత్మా శ్రీ బసవేశ్వరుని చిత్ర పటానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దూర ప్రాంతాల నుంచి ఒక రోజు ముందుగానే నగరానికి చేరకున్న ప్రజల సౌకర్యార్థం టీ.టిఫిన్లతో పాటు బోజనాలు, మంచినీరు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ పంపిణీ ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా కొనసాగించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు, బసవ సంక్షేమ సమితి అధ్యక్షులు కల్వ మల్లికార్జునప్ప, బీజేపీ సీనియర్ నాయకులు గోవింద్ రాఠీ, ప్రతినిధులు దినేష్ పట్నే నాగ్రాజ్ శీల్వంత్, అశోక్ మాశెట్టి, రమేష్ సోలాపురే. బాబు మాశెట్టి, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఖర్చులు తగ్గించుకుని దిగుబడిని పెంపొందించుకోండి





శంకర్ పల్లి, జూన్ 7(ప్రభాత ఉదయం) ఖర్చులను తగ్గించుకుంటూ దిగుబడిని పెంచడానికి వ్యవసాయంలో అత్యాధునిక పద్ధతులు, పద్ధతులను అనుసరించండి. 10వ రోజు ప్రచారం కొనసాగుతున్న "విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్(వికె ఎస్ఎ) "లో భాగంగా 7 జూన్ 2025న రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా నిర్వహించింది. భారత పరిశోధనా మండలి, క్రీడా , కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె), రంగారెడ్డికి చెందిన శాస్త్రవేత్తలు స్థానిక రైతులతో చురుగ్గా నిమగ్నమయ్యారు . స్థిరమైన , వాతావరణ-తట్టుకునే వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.యాత్ర ప్రారంభించినప్పటి నుండి, రైతాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కోవడానికి రైతులు, స్థానిక నాయకులు , వ్యవసాయ నిపుణులతో చురుకుగా అనుసంధానం చేయబడుతోంది. 10వ రోజు, అనేక ఇంటరాక్టివ్ సెషన్లు క్షేత్ర సందర్శనలు జరిగాయి.వినూత్న వ్యవసాయ పద్ధతుల పరిచయం మరియు పంట దిగుబడిని పెంచడానికి రైతు సంక్షేమాన్ని పెంపొందించడానికి ఉద్దేశించిన ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి సారించారు. ఈ పరస్పర చర్యలలో, శాస్త్రవేత్తలు ఉత్పాదకతను పెంచడం మరియు జీవనోపాధిని మెరుగుపరిచే లక్ష్యంతో వినూత్న సాంకేతికతలు, ప్రభుత్వ కార్యక్రమాలు , ఉత్తమ పద్ధతుల గురించి రైతులకు తెలియజేశారు. పంట దిగుబడి పెంపుదల, నీటి వనరుల నిర్వహణ , నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రైతులు సైన్స్ ఆధారిత పరిష్కారాలను స్వీకరించాలని కోరారు.పంట దిగుబడిని పెంచడానికి, నీటి వనరులను నిర్వహించడానికి , నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రైతులు శాస్త్రీయ ఆధారిత పరిష్కారాలను స్వీకరించాలని కోరారు, డ్రోన్ల వాడకం, ఐ ఓ టి, వ్యవసాయ చెరువుల వినియోగం వంటి ఆధునిక వ్యవసాయంపై రైతులు శాస్త్రవేత్తల సంభాషణ జరిగింది.వ్యవసాయ సలహా సమాచారం, నాణ్యమైన విత్తనాలు, నేల ఆరోగ్య కార్డులు, కలుపు , తెగుళ్ల నిర్వహణ, ఎరువుల లభ్యత, నీటిపారుదల నీరు, పంట బీమా, యంత్రాల సబ్సిడీ గురించి శాస్త్రవేత్తలు చర్చించారు. డాక్టర్ బి భార్గవి శాస్త్రవేత్త (వ్యవసాయ శాస్త్రం), యాత్ర యొక్క రాబోయే రోజులు ఈ వేగాన్ని ప్రభావితం చేయడానికి రూపొందించబడ్డాయి, ప్రయత్నాలను విస్తరించడం , సమాజ నిశ్చితార్థాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారు. గత వారంలో, యాత్ర అనేక గ్రామాలను సందర్శించి, రైతుల మధ్య సంభాషణ , సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. శ్రమ , ఖర్చులను తగ్గించుకుంటూ దిగుబడిని పెంచడానికి వ్యవసాయంలో తాజా పద్ధతులు , పద్ధతులను అవలంబించాలని ఆమె రైతులకు సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఉత్పాదకతను పెంపొందించేందుకు సుస్థిర వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను , ఆధునిక సాంకేతికత ఏకీకరణను ఈ చొరవ హైలైట్ చేస్తుంది, డాక్టర్, గౌతమ్ వి. చౌహాన్, ఎస్ ఎం ఎస్ (వ్యవసాయ శాస్త్రం) పేర్కొన్నారు. డాక్టర్ ఎస్. దిలీప్, (వ్యవసాయ విస్తరణ), కృషి విజ్ఞాన కేంద్రాల-క్రీడా బృందం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకారంతో, ఈ ప్రాంతం యొక్క సమగ్ర సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న విజయవంతమైన స్వతంత్ర వ్యవసాయ రంగం దృక్పథాన్ని సాకారం చేయడంపై దృష్టి సారించింది. శనివారం శంకరపల్లి మండలంలోని జనువాడ, కొడంకల్, కొత్తపల్లి గ్రామాల్లో తొలి బృందం పర్యటించింది. రెండో బృందం కందవాడ, ఫాల్గుట్ట, కెట్టిరెడ్డి పల్లిలను కూడా సందర్శించింది. ఇక మూడో బృందం రంగారెడ్డి జిల్లా పరిధిలోని సురంగల్, ముర్తుజాగూడ, పెద్దమంగళారం తదితర ప్రాంతాలకు వెళ్లింది.ఈ కార్యక్రమంలో యువ నిపుణులు సునీత్ , సతీష్ పాల్గొని మద్దతు తెలిపారు. మొత్తంగా, 3 మండలాల్లోని తొమ్మిది గ్రామాలలో 1310 మంది వ్యక్తులు ఈ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమం వి కే ఎస్ ఏ పదవ రోజు కార్యకలాపాలను విజయవంతంగా పూర్తి చేసింది, వ్యవసాయ పరిశోధన ,అట్టడుగు స్థాయి అమలు మధ్య అంతరాన్ని తగ్గించడానికి , కృషి విజ్ఞాన కేంద్రాలు, క్రీడా లో నిరంతర నిబద్ధతను హైలైట్ చేస్తుంది

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608